క్లుప్తంగా

గోసిక, గోసంగి కులాలు ఒకటే



సిరికొండ: జిల్లా గోసంగి సంఘానికి తనకు ఎలాంటి సంబంధం లేదని గంధం రాజేష్ చేసిన ఆరోపణలు అవాస్తవమని జిల్లా గోసంగి సంఘం అధ్యక్షుడు మల్లెల సాయిచరణ్ అన్నారు. సిరికొండలో ఆయన మాట్లాడుతూ గోసిక, గోసంగి రెండు కులాలు ఒకటేనని తెలిపారు. కార్యక్రమంలో ధర్మపురి, సాయన్న, గంగన్న, రామవులు, సత్యనారాయణ, రామస్వామి, బాలయ్య పాల్గొన్నారు.

మెంట్రాజ్‌పల్లిలో రైతు వేదిక ప్రారంభం



డిచ్‌పల్లి:మండలంలోని మెంట్రాజ్‌పల్లి గ్రామంలో రూ.22 లక్షలతో నిర్మించిన రైతువేదిక భవనాన్ని శనివారం ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రారంభించారు. రైతు వేదిక ద్వారా వ్యవసాయాధికారులు చెప్పే సాగు మెళకువలను క్లస్టర్ పరిధిలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, ఆర్డీవో రవి, ఏడీఏ ప్రదీప్, జెడ్పీటీసీ లు బాజిరెడ్డి జగన్, దాసరి ఇందిర లక్ష్మీనర్సయ్య, సర్పంచ్ నర్సయ్య, సొసైటీ చైర్మన్ చింత శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయం హుండీ లెక్కింపు

నిజామాబాద్ సిటీ: మాధవనగర్ శ్రీ సాయిబాబా ఆలయంలో శనివారం హుండీ లెక్కింపు నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ ఎస్ సుప్రియ, ఈవో శ్రీరామ్ రవీందర్ సమక్షంలో హుండీ తెరిచారు. 2 నెలల 9 రోజులకు దాదాపు రూ. 2.99 లక్షలు ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు మాణిక్ శర్మ, హరి శర్మ, హరిత, లలితా, సంతోష్ గౌడ్, సోమయ్య పాల్గొన్నారు.

రేపటి నుంచి పీవైఎల్ రాష్ట్ర మహాసభలు



ధర్పల్లి: ఖమ్మం జిల్లా కేంద్రంలో 5, 6 తేదీల్లో జరిగే పీవైఎల్ రాష్ట్ర రెండవ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ పిలుపునిచ్చారు. శనివారం పీవైఎల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు సంతోష్ ,రాజేష్ ,గంగాధర్ ,లక్ష్మణ్, రాజన్న ఈశ్వర్ పాల్గొన్నారు.

ఉప సర్పంచ్‌కు అదనపు బాధ్యతలు

మోపాల్ (నిజామాబాద్‌రూరల్): మండలంలోని నర్సింగ్‌పల్లి ఉప సర్పంచి రాజేశ్వర్‌కు వచ్చే నెల 7వ తేదీ వరకు సర్పంచిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా పంచాయతీ అధికారులు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. సర్పంచి సాయిరెడ్డి విదేశీ పర్యటనకు వెళ్తున్న సందర్భంగా ఆ బాధ్యతలను ఉప సర్పంచికి అప్పగించారు.

ఉచిత విద్యకు దరఖాస్తు గడువు పొడిగింపు

నిజామాబాద్ అర్బన్: ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో ఉచిత విద్యను అందించేందుకు దరఖాస్తు గడువును ఈ నెల 11వ తేదీ వరకు పొడగించినట్లు సంక్షేమ శాఖ అధికారిణి శశికళ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి

తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను వెంటనే క్రమబద్ధీకరించాలని తెలంగాణ యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం వర్సిటీ మెయిన్ గేటు వద్ద నిరసన తెలిపారు.

పాఠశాలల నిర్వహణకు అనుమతి తప్పనిసరి

నిజామాబాద్‌అర్బన్: అనుమతి లేకుండా ప్రైవేట్ పాఠశాలలు కొనసాగిస్తే చర్యలు తీసుకుంటామని డీఈవో దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జీవో నంబర్ ఒకటి ప్రకారం కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు, ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు అనుమతి తీసుకోవాలన్నారు.

రైతు సంక్షేమానికి పెద్ద పీట

- రైతు బంధు, బీమాతో రైతులకు మేలు
- తెలంగాణ మోడల్‌ను ఇతర రాష్ట్రాల ప్రజలు కోరుకుంటున్నారు
- దశాబ్ది ఉత్సవాల్లో ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, బిగాల గణేష్‌గుప్తా

నిజామాబాద్‌నాగారం/డిచ్‌పల్లి /మోపాల్/నిజామాబాద్ సిటీ/ధర్పల్లి /ఇందల్వాయి/జక్రాన్‌పల్లి /సిరికొండ: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో రైతు సంక్షేమానికి పెద్ద పీట వేశామని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా తెలిపారు. రైతు బంధు, బీమాలతో రైతులకు అండగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అర్సపల్లిలో నిర్వహించిన రైతు దినోత్సవంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని 56 శాతం మందికి అన్నం పెడుతున్న రాష్ట్రం తెలంగాణ అన్నారు. అర్సపల్లి ప్రాంత రైతుల కొరకు నిజాంసాగర్ కెనాల్‌ను రూ. 2.50 కోట్లతో ఆధునికరించి పొలాలకు నీటిని అందిస్తున్నామన్నారు. అంతకుముందు అర్సపల్లి మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక ఇంజినీర్‌లాగా ఆలోచిస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో బాగు చేస్తున్నారని ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. డిచ్‌పల్లి మండలం మెంట్రాజ్‌పల్లిలో నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకల్లో పాల్గొని ఆయన ట్రాక్టర్‌ను నడిపారు. అనంతరం ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ గుజరాత్ మోడల్ వద్దు.. తెలంగాణ మోడల్‌ను అమలు చేయాలని ఇతర రాష్ట్రాల్లో ప్రభుత్వాలపై ప్రజలు ఒత్తిడి చేస్తున్నారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. క్లస్టర్ కేంద్రంగా రైతు వేదికలను ఏర్పాటు చేసి ఏఈవో లను నియమించి రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్ మాట్లాడుతూ రైతులను అన్ని విధాల ముందుండి సీఎం కేసీఆర్ ఆదుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి దండు నీతూ కిరణ్, సుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఆర్డీవో రవి, మాజీ మేయర్ ఆకుల సుజాత, కార్పొరేటర్ ముచుకుర్ లావణ్య నవీన్, ధర్మపురి, మల్లేష్ యాదవ్, విక్రమ్ గౌడ్, రాఘవేందర్,సాయి వర్ధన్, బాబ్బూ ఖాన్, చంద్రకళ, ఏడీఏ ప్రదీప్, జెడ్పీటీసీలు బాజిరెడ్డి జగన్, దాసరి ఇందిర లక్ష్మీనర్సయ్య, రైతుబంధు మండల కోఆర్డినేటర్ నారాయణరెడ్డి, సొసైటీ చైర్మన్ చింత శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ బి.నర్సయ్య, ఏవో రాంబాబు, ఏఈవో వంశీకృష్ణ పాల్గొన్నారు.



మెంట్రాజ్‌పల్లిలో ట్రాక్టర్‌ను నడుపుతున్న ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



రాంపూర్‌లో ఎడ్ల బండ్లపై ర్యాలీగా వస్తున్న మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, రైతులు



మాట్లాడుతున్న నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా



మోపాల్ రైతువేదికలో..



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



గుండారంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సుమలత



నల్లవెల్లిలో..



పడకల్‌లో ర్యాలీగా వస్తున్న రైతులు, బీఆర్ఎస్ నాయకులు



కలిగోట్‌లో..



గాంధీనగర్‌లో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ అన్నం సాయిలు



ధర్పల్లిలో ఎడ్లబండ్లతో ఊరేగింపు..



కేశాపూర్‌లో రైతుకు సన్మానం..



మాట్లాడుతున్న జెడ్పీటీసీ మాన్‌సింగ్ నాయక్

మంచిప్ప నుంచి గడ్కోల్‌కు పైపులైన్

సిరికొండ: కాళేశ్వరంలో భాగంగా మంచిప్ప వద్ద నిర్మిస్తున్న ప్రాజెక్టు నుంచి సాగు నీరు అందించేందుకు గడ్కోల్ వరకు పైపులైన్ వేయిస్తున్నట్లు ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. గడ్కోల్ గ్రామంలో రైతువేదికను ఆయన శనివారం ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన రైతు దినోత్సవంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అని పేర్కొన్నారు. కాలువల వల్ల రైతులు భూములు కోల్పోకుండా ఉండేందుకు పైపులైన్ వేయిస్తున్నట్లు తెలిపారు. దేశంలో రైతాంగాన్ని ఆదుకోవడం కొరకే బీఆర్ఎస్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. బీజేపీ నాయకులు మతం పేరిట నీచరాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఎంపీ అరవింద్ పసుపు బోర్డు పేరు చెప్పి గెలిచిన తర్వాత జిల్లాకు ఆయన ఒరగబెట్టిందేమీ లేదన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీలు జగన్, మాన్‌సింగ్, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ మంజుల, మండల కన్వీనర్ తిరుమల్, డీసీఎంఎస్ చైర్మన్ మోహన్, వైస్ ఎంపీపీ రాజన్న, రాజేందర్, పీఏసీఎస్ చైర్మన్లు గంగారెడ్డి, రాములునాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



గడ్కోల్‌లో రైతువేదికను ప్రారంభిస్తున్న ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



మోపాల్ బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు



చీమన్‌పల్లిలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ అధికారులు

మోపాల్ (నిజామాబాద్‌రూరల్): విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మోపాల్ జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం మోపాల్‌తో పాటు అన్ని గ్రామాల్లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.

సిరికొండ: మండలంలోని గడ్కోల్ సెక్టార్ పరిధిలోని చీమన్‌పల్లి, తాటిపల్లి, గడ్కోల్, కొండూర్, ముషీర్‌నగర్, పందిమడుగు, దుప్య తాండ, మెట్టుమర్రి తాండ, కుర్దుల్‌పేట్ గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల్లో బడి బాట కార్యక్రమం నిర్వహించారు. చీమన్‌పల్లిలో సూపర్‌వైజర్ విజయరాణి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు చిన్నారులను పంపాలని కోరారు.



నిజామాబాద్ కొమురయ్యకాలనీలో..

నిజామాబాద్‌అర్బన్: జెండా గల్లి పాఠశాల పరిధిలోని దొడ్డి కొమురయ్య హ్యాబిటేషన్లో నిర్వహించిన బడిఈడు పిల్లల నమోదు కార్యక్రమంలో హెచ్ఎం రామచందర్ గైక్వాడ్, ఉపాధ్యాయులు మంజుల, నరేష్, కవిత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తండాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



డిచ్‌పల్లి: గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు 500 జనాభా ఉన్న తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశారని ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. తండాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. శనివారం వెస్లీనగర్ తండాలో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. తండాలో సీసీరోడ్డు నిర్మాణానికి రూ.10 లక్షలు నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గంగాధర్ గౌడ్, జెడ్పీటీసీలు బాజిరెడ్డి జగన్మోహన్, దాసరి ఇందిర లక్ష్మీనర్సయ్య, సర్పంచ్ బోడ సునీత రఘు, నాయకులు అంబర్‌సింగ్, తారాసింగ్, సొసైటీ చైర్మన్ చింతశ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ



నిజామాబాద్ సిటీ: వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా బాల్‌భవన్‌లో శనివారం విద్యార్థుల ప్రతిభా పాటవ ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు నేర్చుకున్న రకరకాల కళలను ప్రదర్శించారు. వెల్‌కం డ్యాన్స్, గ్రూప్ ప్రదర్శనలు, విశాల విశ్వంలో వేడుకుందామా అనే అన్నామాచార్య కీర్తనపై చేసిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రతిభ చూపిన బాలలకు డీఈవో దుర్గాప్రసాద్, జిల్లా ట్రైనీ కలెక్టర్ కిరణ్మాయి, బాల్‌భవన్ ఫౌండర్ నారాయణి సింహాచలం కుటుంబ సభ్యులు ప్రేమలత, ప్రసన్నకుమార్‌లు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బాల్‌భవన్ సూపరింటెండెంట్ విఠల్ ప్రభాకర్, ప్రముఖ మెజీషియన్ రంగనాథ్ పాల్గొన్నారు.

నిరుద్యోగ భృతి అమలు చేయాలి



ఆందోళన చేస్తున్న సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా నాయకులు

ఖలీల్‌వాడి: ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12వ తేదీ వరకు 'తెలంగాణ దీక్ష దివస్' పేరుతో సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో శనివారం జెడ్పీ కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా నగర కార్యదర్శి ఎం.సుధాకర్, డివిజన్ సహాయ కార్యదర్శి సీహెచ్ సాయాగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగం అనే పదమే ఉండదన్న నినాదంపై ఎంతో ఆశలు పెంచుకున్నారన్నారు. అవినీతి పెరిగిపోయి బయట శక్తుల ప్రాబల్యం కొనసాగుతోందన్నారు. అర్హులైన వారందరికీ నిరుద్యోగ భృతి, ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం ఇళ్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మి, గంగాధర్, సుమలత, రాజేష్, భూమేష్, సుజాత, స్వరూప, స్వప్న, మల్లేష్, లక్ష్మి, సావిత్రి, రమాదేవి, అమూల్యా, విజయ, రామవ్వ, నారాయణ, బాల్ కిషన్, మమత, నాగరాజు, గణేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఫ్లెక్సీలను తొలగించడం అన్యాయం

ఖలీల్‌వాడి: రాష్ట్ర అవిర్భాం సందర్భంగా జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలిగించడం సరైన చర్య కాదని పీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్‌బిన్ హుందాన్ పేర్కొన్నారు. శనివారం కాంగ్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీ కోట్లాది మంది తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని, అందుకు సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పలుచోట్ల ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలిగించారన్నారు. ఇతర పార్టీలకు చెందిన నాయకులు ఏర్పాటు చేసిన వాటిని తొలగించకుండా కేవలం కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలను తొలిగించడం ఏమిటని ప్రశ్నించారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై బోధన్ ఎమ్మెల్యే షకీల్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామర్తి గోపి, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేణురాజ్, విపుల్ గౌడ్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు బాలనరేందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబుద్‌బిన్ హుందాన్, ప్రసాద్, ఆశ్రఫ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు తాహెర్‌బిన్ హుందాన్, రామర్తి గోపి

నేడు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడి రాక

మోపాల్ (నిజామాబాద్‌రూరల్): మండలంలోని మంచిప్ప రిజర్వాయర్ ముంపు గ్రామాల్లో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మంగళవారం పర్యటించనున్నారు. రీ డిజైన్ రద్దు కోసం ముంపు నిర్వాసితుల కమిటీ ఆధ్వర్యంలో కొన్నేళ్లుగా ఆందోళనలు చేస్తున్న విషయం తెలిసిందే. వీరికి మద్దతు తెలిపేందుకు ప్రవీణ్‌కుమార్ వస్తున్నట్లు సమాచారం.

పేదలను బెదిరించడం అన్యాయం



మాట్లాడుతున్న రమేష్‌బాబు

ఖలీల్‌వాడి: ప్రభుత్వ స్థలంలో వేసుకున్న గుడిసెలను తొలగించకపోతే కేసులు నమోదు చేస్తామని రెవెన్యూ, పోలీస్ అధికారులు పేదలను బెదిరించడం అన్యాయం అని సీపీఐ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. డబుల్ బెడ్రూం ఇళ్లు, స్థలాల కోసం పేదలు ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరిగినా స్పందించక పోవడంతో గత్యంతరం లేక ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకున్నారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రకటిస్తున్నా అధికారులు మాత్రం పేదల పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు సుజాత, రాములు, నగర కమిటీ సభ్యులు కృష్ణ, అనసూయమ్మ, కళావతి తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక సదుపాయాలతో వైకుంఠధామాలు

నిజామాబాద్‌నాగారం: ఆధునిక సదుపాయాలతో వైకుంఠధామాలు నిర్మిస్తున్నామని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా తెలిపారు. శనివారం నగరంలోని అర్సపల్లి, దుబ్బ ప్రాంతాల్లో వైకుంఠ దామల పనుల పురోగతిని పరిశీలించారు. పచ్చదనం ఉట్టిపడేలా విశాలమైన నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చిత్ర మిశ్రా, మున్సిపల్ ఈఈ ఆనంద్ సాగర్, పబ్లిక్ హెల్త్ ఈఈ మురళీ, ఆర్అండ్‌బీ డిప్యూటీ ఈఈ పవీణ్, గార్డెన్ శ్రీనివాస్, చందు, శ్యామ్ బాబు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,050	వెండి (కిలో)	75,600
22 క్యారెట్స్	57,211	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	14	28	క్యాప్సికం	60	80
బెండకాయ	25	40	గాజరుగడ్డ	35	50
బీరకాయ	40	60	పచ్చిమిర్చి	45	70
దొండకాయ	15	30	దోసకాయ	15	30
చిక్కుడుకాయ	100	130	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	35	50	గోబిగడ్డ	10	20
వంకాయ	40	60	గోబిపువ్వు	20	40
పాలకూర	40	60	బీట్‌రూట్	25	50
మెంతికూర	50	70	గోరు చిక్కుడు	35	50
కొత్తిమీర	50	70	చిక్కుడుకాయ	50	70
పుదీనా	50	70			

- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సేడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా పిక్చర్స్)

స్క్రీన్-1	నేను స్టూడెంట్ సర్ 01.30,07.30 పరేషాన్- 4.30 బిచ్చగాడు -2 10.30
స్క్రీన్-2	అహింస -10.30 మేమ్ ఫేమస్ 01.30 స్పైడర్ మాన్ -అక్రాస్-4.30 పరేషాన్ -7.30 10.30
స్క్రీన్-3	మేమ్ ఫేమస్ -10.30. 4.30.7.30. 10.40 - అహింస -01.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	స్పైడర్ మాన్ ఎక్రాస్(తెలుగు)-10.00 స్పైడర్‌మాన్ ఎక్రాస్(ఇంగ్లీష్)-1.05.7.20. 10.25 మేమ్ ఫేమస్ -4.10
స్క్రీన్-2	జర హట్‌కే జర బాచకే(హిందీ-)-10.15 ఫాస్ట్ ఎక్స్ -3డీ (ఇంగ్లీష్) 01.10 పరేషాన్ - 4.10 2018 -07.05- మేమ్ ఫేమస్ 10.15
స్క్రీన్-3	మేమ్ ఫేమస్ -10.25 2018-1.35 చక్రవ్యూహం -8.00 అహింస -9.50 10.30
స్క్రీన్-4	పరేషాన్ -10.45 జర హట్‌కే జర బాచకే(హిందీ) -1.40 నేను స్టూడెంట్ సర్ -4.35 10.20
దేవి	బిచ్చగాడు2
నటరాజ్	అహింస
లలితామహల్	నేను స్టూడెంట్ సర్
విజయ్	2018(తెలుగు)